దిగువకు పారుతున్న వరద నీరు

'మేడిగడ్డ'కు కొనసాగుతున్న భారీ వరద

ఇన్‌ఫ్లో/అవుట్‌ఫ్లో 20,260 క్యూసెక్కులు

మహదేవపూర్, జూలై 7 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలోని లక్ష్మీ (మేడిగడ్డ) బరాజ్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువన ఉన్న మహారాష్ట్రలోని ప్రాణహిత, గోదావరి నదుల ద్వారా బరాజ్‌కు వరద నీరు వస్తోంది. 16.17 టీఎం సీ నీటి నిల్వ సామర్థ్యం కలిగిన ఈ బరాజ్‌లో ఆదివారం ఇన్‌ఫ్లో 20,260 క్యూసెక్కులు రాగా, మొత్తం 85 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. బరాజ్ రివర్ బెడ్ లెవల్ సముద్ర మట్టానికి 88 మీటర్లు కాగా బరాజ్‌లో ప్రస్తుతం వరద ప్రవాహం 89.30 మీటర్ల ఎత్తులో వదర ప్రవహిస్తుంది. వరద ప్రవాహాన్ని భారీనీ టి పారుదలశాఖ అధికారులు పరిశీలించారు.

తగ్గుతున్న గోదావరి..

కన్నాయిగూడెం, జూలై 7 : మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. ఆదివారం ఎగువ నుంచి 33,500 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండడంతో అంతే మొత్తంలో బరాజ్ 44 గేట్లను ఎత్తి దిగువకు పంపిస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బరాజ్ దగ్గర 72.40 మీటర్ల ఎత్తులో గోదావరి ప్రవహిస్తుంది. బరాజ్‌కు ఎగువన ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం 73.10 మీటర్లు నమోదయినట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు.

వంగపల్లి దీక్షకు మద్దతుగా తరలిన నాయకులు

కృష్ణకాలనీ, జూలై 7 : ఎస్సీ వర్గీకరణ కోరుతూ టీఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద చేపట్టిన దీక్షకు మద్దతుగా ఆదివారం ఉదయం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి సంఘం నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా టీఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య, రేణుకుంట్ల మహేశ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా పోరాడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రధాని మోదీ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వర్గీకరణ మాటే ఎత్తకుండా మళ్లీ మాదిగలను మోసం చేస్తున్నారన్నారు. మొదటి నుంచీ బీజేపీ ప్రభుత్వం మాదిగలను వ్యతిరేకిస్తోందన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేయాలని, లేకుంటే టీఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల ఇళ్ల ముందు చావు డప్పులు కొడుతూ, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తరలివెళ్లిన వారిలో నాయకులు పల్లు సతీశ్ కుమార్, శీలపాలక హరీశ్‌కుమార్, రేణుకుంట్ల శ్రావణ్ కుమార్ ఉన్నారు.



కరస్పాండెంట్ పిచ్చిరెడ్డిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ములుగురూరల్, జూలై 7 : ములుగు జిల్లా కేంద్రంలో మహర్షి కళాశాల 2007-9 విద్యా సంవత్సరానికి పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ముందుగా కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్‌కుమార్,అధ్యాపకులు సుధాకర్, జాకోబ్, శాంతకుమార్, నసీరొద్దీన్, శంకర్ పాల్గొన్నారు.

2వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

ములుగురూరల్, జూలై 7 : ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో న్యాయమైన తమ డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం 2వ రోజుకు చేరింది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీల రిటైర్మెంట్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో అంగన్‌వాడీలు ఆదిలక్ష్మి, రాధిక, సన, లక్ష్మి, రాజమ్మ, కవిత, సరోజన పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **KOMALLA YAKAIAH** (Old Name), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist. -506002, T.S., have changed as **KOMANDLA YAKUB REDDY** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME

★I, **KOMALLA DEVENDER** (OLD NAME), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist. -506002, T.S., have changed as **KOMANDLA DEVENDER REDDY** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME

★I, **KOMALLA UPENDRA** (Old Name), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist.-506002, T.S., have changed as **KOMANDLA UPENDRA** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME

★I, **KOMALLA SARITHA** (Old Name), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist.-506002, T.S., have changed as **KOMANDLA SARITHA** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME

★I, **MOHAMMED MAHEBOOB, S/o. SAYAB ALI,** R/o. H.No. 11-23-1794, Ekashila Nagar, LB Nagar, Warangal, T.S.,-506002, India. have changed my name to **MOHAMMED MAHABOOB** and solemnly declare.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

- ఖాళీల భర్తీ లేక సతమతం
- జిల్లాలో మొత్తం 644 కేంద్రాలు
- టీచర్ల ఖాళీల సంఖ్య 33
- హెల్పర్(ఆయా) ఖాళీలు 78
- ఫీడింగ్, పంపిణీ మినహా అవగాహన కార్యక్రమాలు నిల్
- ఊసేలేని ప్రీ ప్రైమరీ విద్యాబోధన

కాశింపల్లి-1 అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న ఆయా

పలిమెల మండలం పంకెన-1 అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ఆయమ్మ

గాడితప్పుతున్న 'అంగన్‌వాడీ'లు

కృష్ణకాలనీ, జూలై 7 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అంగన్ వాడీల నిర్వాహణ గాడి తప్పుతోంది. టీచర్లు, ఆయాల ఖాళీల భర్తీలేక కొన్నిచోట్ల చిన్నారులు, బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం కోసం దూరంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చింది. దీంతో ఖాళీలను కూడా వెంటనే భర్తీ చేయాలి. కానీ, ఖాళీలను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుండడంతో లబ్ధిదారులు పౌష్టికాహారం పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయాలు, టీచర్లను భర్తీ చేసేందుకు తీవ్ర జాప్యం జరుగుతుండడంతో జిల్లాలో కొన్ని కేంద్రాలు నామా మాత్రంగానే కొనసాగుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుంచి ఆరేళ్ల వరకు గల చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్య రక్షణపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. అయితే, టీచర్లు, ఆయాలు సరిపడా లేక కొన్ని కేంద్రాలకు ఇన్‌చార్జిలను పెట్టి నిర్వహిస్తున్నారు. దీంతో రెండు చోట్ల విధులు సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. ఏకంగా ఒక గ్రామంలో పని చేస్తున్న టీచర్లను మరో గ్రామంలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాలకు ఇన్‌చార్జిలుగా నియమించడంతో ఆ టీచర్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక లబ్ధిదారులకు కేంద్రం ద్వారా అందించే ఆహారం సరైన సమాయానికి అందించలేక పోతున్నారు. కాగా, జిల్లాలో భూపాలపల్లి, మహదేవపూర్ రెండు ప్రాజెక్టులలో మొత్తం 644 అంగన్ వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో 589 ప్రధాన కేంద్రాలు, 55 మినీ అంగన్ వాడీ కేంద్రాలు ఉండేవి. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మినీ కేంద్రాలను కూడా ప్రధాన కేంద్రాలుగా మార్చేసింది. దీంతో ప్రధాన కేంద్రాల సంఖ్య 644కు చేరింది. అయితే, ప్రతి కేంద్రంలో ఒక టీచర్, ఒక ఆయా ఉండాలి. ప్రస్తుతం జిల్లాలో 644 మంది టీచర్లు పని చేయాల్సి ఉండగా, 611మంది మాత్రమే ఉన్నారు. ఇంకా 33 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో 566 మంది ఆయాలు పని చేస్తుండగా ఇంకా 78 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అందని ప్రీ ప్రైమరీ విద్య

అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న 3 నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు ప్రీ ప్రైమరీ విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, శిక్షణ కూడా ఇచ్చింది. టీచర్లు ఉన్న సెంటర్లలో ఇప్పటికే కేంద్రాల్లో ఉన్న ఆట, పాటల వస్తువులతో బోధనను ప్రారంభించగా, టీచర్లు లేని కేంద్రాల్లో ఇప్పటి వరకు ప్రీ ప్రైమరీ విద్య ఊసేలేదు. అక్కడ ఇన్‌చార్జిలతో ఫీడింగ్ ఇస్తున్నప్పటికీ, రెండు చోట్ల విద్యా బోధన చేయడం టీచర్లకు భారంగా మారడంతో చిన్నారులకు

టీచర్ లేక వెలవెలబోతున్న పెద్దాపూర్ అంగన్‌వాడీ సెంటర్

ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి స్థాయిలో అందించలేక పోతున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల్లోకి వచ్చే చిన్నారులు ప్రీ ప్రైమరీ విద్యకు పూర్తిగా దూరమవుతున్నారు.

బీఆర్ఎస్ పాలనలో నియామకం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 సెప్టెంబర్ నెలలో అంగన్‌వాడీలలో పౌష్టికాహారం పంపిణీతో పాటు చిన్నారులకు ప్రీ ప్రైమరీ విద్యను అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఖాళీగా ఉన్న కేంద్రాలను గుర్తించి టీచర్లు, ఆయాలను నియమించింది. భూపాలపల్లి ప్రాజెక్టులో 23 మంది టీచర్లు, 43 మంది ఆయాలు, మహదేవపూర్ ప్రాజెక్టులో 21మంది టీచర్లు, 40 మంది ఆయాలు కలిపి మొత్తం 44మంది టీచర్లు, 83 మంది ఆయా పోస్టులను భర్తీ చేసింది. దీంతో జిల్లాలోని అన్ని సెంటర్లలో సరిపడా సిబ్బంది ఉండడంతో ఫీడింగ్ పంపిణీతో పాటు, పూర్తిస్థాయిలో ప్రీ ప్రైమరీ విద్య కూడా చిన్నారులకు అందింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వం టీచర్లకు పదోన్నతులు కల్పించాలనే ఉద్దేశంతో సూపర్‌వైజర్ పరీక్ష నిర్వహించడంతో కొంతమంది టీచర్లు పరీక్షను రాసి ఉత్తీర్ణత సాధించారు. అలాగే, జిల్లాలోని కొన్ని కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్లు సూపర్‌వైజర్లుగా ప్రమోషన్ పొందగా, మరికొంత మంది టీచర్లు తనువు చాలించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా 33 కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు, 78 కేంద్రాల్లో ఆయాలు లేకుండా పోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మినీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా తీర్చిదిద్దినప్పటికీ, వాటిల్లో ఖాళీగా ఉన్న టీచర్లు, ఆయా పోస్టులను నియమించడం పూర్తిగా మరిచిపోయింది. ఖాళీల కారణంగా కొన్ని కేంద్రాలు సక్రమంగా తెరుచుకోవడం లేదు. టీచర్లు లేని చోట ఆయాలతో, ఇద్దరూ లేని చోట సమీప కేంద్రంలోని సిబ్బందికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇలాంటి కేంద్రాల్లో కొంతమేర ఫీడింగ్ పంపిణీ మినహా చదువు, అవగాహన కార్యక్రమాలకు నోచుకోవడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 నెలల అవుతున్నప్పటికీ అంగన్ వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టలేదు.

ఎప్పటికప్పుడు వివరాలు పంపిస్తున్నాం

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్, ఆయా పోస్టుల ఖాళీ వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపిస్తున్నాం. పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నుంచి అనుమతి వస్తే కలెక్టర్ ఆదేశాలతో నోటిఫికేషన్ జారీ చేయవచ్చు. ఖాళీలు ఉన్న చోట ఇన్‌చార్జిలతో కేంద్రాలను నిర్వహిస్తున్నాం.

- సీహెచ్ అవంతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, భూపాలపల్లి

విద్యార్థినికి ఎమ్మెల్యే జీఎస్ఆర్ అభినందన



గణపురం : వైష్ణవిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం, జూలై 7 : మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపడమే కాకుండా ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థిని దుగ్యాల వైష్ణవిని ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు. పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దుగ్యాల వైష్ణవితోపాటు ఆమె తల్లిదండ్రులు వాణి, లక్ష్మణ్ రావు దంపతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థులకు సాంకేతిక విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని వైష్ణవి సీటు సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, కరస్పాండెంట్ పబ్బ శివ శంకర్, డైరెక్టర్లు ల్యాదల్ల యాదగిరి, సుంకరి జగన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు విడిదినేని అశోక్, మోటపోతుల శివశంకర్ గౌడ్,చోటే మియా,నారగాని దేవేందర్ గౌడ్,గుజ్జ గంగాధర్ రావు, కటుకూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే

రేగొండ : మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజ లు నిర్వహించి, స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట భిక్షపతి, నర్సయ్య, రవి ఉన్నారు.

'అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దు'

సీఐ బండారుకుమార్

వెంకటాపురం (నూగూరు), జూలై 7 : అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని సీఐ బండారుకుమార్ సూచించారు. ఆదివారం మండల పరిధలోని కర్రివానికుప్పలో పోలీసులు, సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. అనంతరం సీఐ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత, అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎస్సై కొప్పుల తిరపతిరావు, పోలీసులు ఉన్నారు.

మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దు

ఏటూరునాగారం : మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దని సీఐ అనుముల శ్రీనువాస్ సూచించారు. మండలంలోని అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల కోసం జల్లెడ పడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని రాయబంధం, చింతలపాడు, దొడ్ల, కొత్తూరు, కొండాయి పూలకమ్మ గొత్తికోయగూడేల్లో సీఐ శ్రీనువాస్, ఎస్సై తాజుద్దీన్ తనిఖీలు చేపట్టి గొత్తికోయలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాం తాల్లో నిఘా వ్యవస్థ బలోపేతం చేసినట్లు తెలిపారు. అజ్ఞాత మావోయిస్టుల సమాచారం అందిస్తే నగదు బహుమతి అందిస్తామన్నారు. గొత్తికోయ పిల్లలు బడిబాట పట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

వెంకటాపురం (నూగూరు) : కార్డన్ సెర్చ్‌లో సీఐ బండారుకుమార్

ఏటూరునాగారం: గొత్తికోయలతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

పిచ్చి కుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

వెంకటాపురం(నూగూరు), జూలై 7 : పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని బోదాపురం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చోడి పెంటయ్య, నాగమ్మ, వెంకటలక్ష్మి గ్రామంలోని కిరాణం షాపు వద్ద నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి, ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో పిచ్చికుక్క వారిపై దాడి చేసింది. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

'సింగరేణి బ్లాకుల వేలాన్ని వెనక్కి తీసుకోవాలి'

కాటారం, జూలై 7 : సింగరేణి సంస్థ ప్రైవేటీకరణలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని వెంటనే విరమించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణకు కొంగు బంగారంగా ఉన్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. సింగరేణి సంస్థ జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల్లోని బొగ్గు బ్లాకులను అక్కడి రాష్ట్రాలకే కేటాయిస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విషయంలో మాత్రం ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకు చూడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మండల కార్యదర్శి శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు మల్లేశ్వరి, తిరుపతి, సరిత, మానస పాల్గొన్నారు.

కాళేశ్వరంలో పోలీసుల తనిఖీలు

కాళేశ్వరం, జూలై 7 : మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ఎస్సై చక్రపాణి, ఏఎస్సై రాజేశం ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రతి ఒక్కరినీ తనిఖీ చేశారు. గ్రామంలోని బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో, షాపింగ్ సెంటర్లు, టెంపుల్ ఏరియాలో అనుమానితులను గుర్తించి, వేలిముద్రలు తీసుకుని విచారించారు. అలాగే, గ్రామం నుంచి పలుగుల రోడ్డుపై నిలిచి ఉన్న లారీల డ్రైవర్లతో ఎస్సై సమావేశమై మాట్లాడారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూ చించారు. అంతర్రాష్ట్ర వంతెన వద్ద వాహనాల తనిఖీ చేశారు. అలా గే, కాళేశ్వరంలో సైబర్ నేరాలు, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు.

నేడు తహసీల్‌లో ప్రజావాణి

మహదేవపూర్, జూలై 7 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రైతులు భూసమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తులు చేయవచ్చని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, జూలై 7 : జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు పదేళ్లు రెగ్యులర్ సర్వీస్ కలిగి, విద్యారంగ అభివృద్ధికి చేసిన కృషి ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ నెల 15లోపు https://nationalawardstoteachers. educations. gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

రాజుపేటలో మెగా వైద్య శిబిరం

మంగపేట, జూలై 7 : మంత్రి సీతక్క పుట్టినరోజు సందర్భంగా రాజుపేటలో ఆదివారం హనుమకొండ భగీరథ కార్డియాక్ కేర్ సెంటర్ డాక్టర్ వైశాలి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 250 మందికి అవసరమైన వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శివప్రసాద్, ఎండీ ఇస్సార్ ఖాన్, నాగేంద్రబాబు, ముఖర్జీ, శ్రీనివాసరావు, రాజారత్నం, యాదగిరి, నరేందర్, స్నేహకుమార్, ఫయాజ్, శ్రీవర్మ, వెంకటేశ్, జగదీశ్, జంగం ఆదిత్య, మనీషా, చరిష్మా, రాజు, చందు, రిజ్వాన్, సిద్దు, ఖాలీద్ పాల్గొన్నారు.

గుంతల్లో మొరం పోయిస్తున్న పోలీసులు

గుంతల్లో మొరం పోయించిన పోలీసులు

టేకుమట్ల, జూలై 7 : మండలంలోని వెలిశాల- పంగిడిపల్లి, ఆశిరెడ్డిపల్లి- టేకుమట్ల గ్రామాల మధ్య ఇటీవల కల్వర్టులను నిర్మించి, రోడ్డు వేయకపోవడంతో గుంతలుగా ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలిసిన టేకుమట్ల పోలీసులు ఆదివారం ఆ గుంతల్లో మొరం పోసి చదును చేశారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కల్వర్టుల మధ్య వదిలేసిన రోడ్డును పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఏఎస్సై ఇంతియాజ్, హెడ్ కానిస్టేబుల్ రమేశ్, మల్లన్న, మహేందర్ పాల్గొన్నారు.

ఎస్సై ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలి

మంగపేట : నినాదాలు చేస్తున్న నాయకులు

మంగపేట/ఏటూరునాగారం/ కాటారం/ ములుగు రూరల్, జూలై 7 : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సీఐతో పాటు, నలుగురు కానిస్టేబుళ్లను ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం, వివిధ సంఘాల నా యకులు డిమాండ్ చేశారు. మండలంలోని రాజుపేటలో ఆదివారం వారు నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడు తూ సహచర ఉద్యోగుల వేధింపుల వల్లనే ఎస్సై శ్రీనివాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఎస్సై కు టుంబానికి తగిన న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధానకార్యదర్శి బాసరికాని హరికృష్ణ, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కర్రి శ్యాం బాబు, రాజరత్నం, పల్లికొండ యాదగిరి, దీకొం డ కాంతారావు, ఎంపల్లి సమ్మయ్య, కర్రి నాగేంద్రబాబు, మంచాల నాగేంద్రబాబు, మహిపాల్, గుగ్గిల్ల సురేశ్, పల్లె శోభన్‌బాబు, ఎడ్ల నరేశ్, నరేందర్, ముకుందం పాల్గొన్నారు. అలాగే, శ్రీరాములు ఆత్మహత్యకు కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంలప శివకుమార్, మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్, బీఆర్ఎస్ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేశ్ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు.

ప్రమాదకరంగా 'సంపద వనాల' ఆర్చి గేట్

ప్రమాదకరంగా రోడ్డుపై వంగిన దశాబ్ది సంపద వనాల బోర్డు

మహదేవపూర్, జూలై 7 : మండల పరిధిలోని సూరారం పరిధిలో మేడిగడ్డ బరాజ్ సమీపంలో పచ్చదనం నింపడమే లక్ష్యంగా బీఆర